TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 31

తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శుక్రవారం 10 మే 2024 | పేజీలు 6

BJP Vs BRS

మొన్నటి వరకు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

కేసీఆర్ రోడ్ షోతో ఒక్కసారిగా మారిన సీన్

సెకండ్ ప్లేసులోకి దూసుకొచ్చిన గులాబీ సేన

మూడో స్థానానికే పరిమితం కానున్న కాంగ్రెస్

రెండు మూడు నియోజకవర్గాల్లోనే త్రిముఖ పోటీ

రేపటితో ముగియనున్న ప్రచారం

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

రేపటితో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు హెూరాహెూరీ ప్రచారం నిర్వహించాయి. అభ్యర్థులు తమ పార్టీల అధినేతలను తీసుకొచ్చి ప్రచారాన్ని హెూరెత్తించారు. అయితే.. నిన్నామొన్నటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య పోటీ కనిపించింది. కానీ.. నిన్నటి కేసీఆర్ రోడ్ షోతో ఒక్కసారిగా పరిస్థితిలో మార్పు వచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన రోడ్ షోకు భారీగా జనం తరలివచ్చారు. దాంతో ఆ పార్టీలో కొత్త జోష్ కనిపించింది. దాని ఫలితమే రెండో స్థానానికి చేర్చిందని సమాచారం. కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం కానున్నట్లుగా ప్రచారం జరుగుతోం ది. అటు అభ్యర్థి బలంగా లేకపోవ డం.. పార్టీలోనూ గ్రూపుల రాజకీయాల తో క్షేత్రస్థాయిలో ప్రచారం అంతగా నిర్వహించలేదని టాక్ నడుస్తోంది. ఇక ఎప్పటిలాగే.. ముందు నుంచి బీజేపీ తన ఫస్ట్ ప్లేస్‌ను కాపాడుకుంటూ వస్తున్నట్లుగా తెలుస్తోంది.

మిగతా 2

నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా...

వినోద్ ఓడిపోతే బీఆర్ఎస్‌ను మూసేస్తావా..?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బండి సవాల్

నన్ను ఓడించేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలా..?

కేసీఆర్.. హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా?

కేసీఆర్‌తో కాంగ్రెస్ నేతల కుమ్మక్కు

మరోసారి హాట్ కామెంట్స్ చేసిన సంజయ్

3

మార్పు అంటే నమ్మి ఆగమయ్యారు..

ఇప్పుడు మరోసారి మోసపోవద్దు

కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కోతలు

హుస్నాబాద్ రోడ్ షోలో హరీష్ రావు

4

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

4

బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్

మొన్నటి వరకు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

కేసీఆర్ రోడ్ షోతో ఒక్కసారిగా మారిన సీన్

సెకండ్ ప్లేసులోకి దూసుకొచ్చిన గులాబీ సేన

మూడో స్థానానికే పరిమితం కానున్న కాంగ్రెస్

రెండు మూడు నియోజకవర్గాల్లోనే త్రిముఖ పోటీ

మిగితా అన్ని చోట్లా రెండు పార్టీల మధ్యే..

రేపటితో ముగియనున్న ప్రచారం



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

రేపటితో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు హెూరాహెూరీ ప్రచారం నిర్వహించాయి. అభ్యర్థులు తమ పార్టీల అధినేతలను తీసుకొచ్చి ప్రచారాన్ని హెూరెత్తించారు. అయితే.. నిన్నామొన్నటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య పోటీ కనిపించింది. కానీ.. నిన్నటి కేసీఆర్ రోడ్ షోతో ఒక్కసారిగా పరిస్థితిలో మార్పు వచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన రోడ్ షోకు భారీగా జనం తరలివచ్చారు. దాంతో ఆ పార్టీలో కొత్త జోష్ కనిపించింది. దాని ఫలితమే రెండో స్థానానికి చేర్చిందని సమాచారం. కాంగ్రెస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం కానున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అటు అభ్యర్థి బలంగా లేకపోవడం.. పార్టీలోనూ గ్రూపుల రాజకీయాలతో క్షేత్రస్థాయిలో ప్రచారం అంతగా నిర్వహించలేదని టాక్ నడుస్తోంది. ఇక ఎప్పటిలాగే.. ముందు నుంచి బీజేపీ తన ఫస్ట్ ప్లేస్‌ను కాపాడుకుంటూ వస్తున్నట్లుగా తెలుస్తోంది.

కేసీఆర్ టూర్.. కాంగ్రెస్‌కు థర్డ్ ప్లేస్..

నిన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నగరంలో రోడ్ షో నిర్వహించారు. చాలా కాలం తరువాత మరోసారి ప్రజల్లో సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేశారు. ఉద్యమకాలం నాటి గురుతులను ఆయన నెమరువేసుకున్నారు. ఉద్యమ గడ్డపై అప్పటి పోరాటాన్ని మరోసారి గుర్తు చేశారు. దశాబ్ద కాలం పాటు పార్టీకి కరీంనగర్ ప్రజలు ఎంతలా వెన్నెముకై నిలిచారో ఆయన మాటల్లో వివరించారు. అలాగే.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజల దుస్థితి ఎలా తయారైందో కళ్లకు కట్టినట్లుగా చెప్పారు. దీంతో ప్రజలు ఒక్కసారిగా యూ టర్న్ తీసుకున్నారని టాక్. కేసీఆర్ వ్యాఖ్యలతో ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. అందుకే.. పోలింగ్‌కు మూడు రోజులు ఉండడంతో ప్రజల్లో ఆ సెంటిమెంట్ మరింత పెరుగుతుందని పార్టీ సైతం భావిస్తోంది. దాంతో ఆటోమెటిక్‌గా సెకండ్ ప్లేస్‌లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు సైతం అంటున్నారు.

కాంగ్రెస్‌కు క్యాండిడేటే పెద్ద మైనస్

రాష్ట్రంలో అధికారంలో వచ్చి కాంగ్రెస్ పార్టీ మంచి జోష్‌లో ఉంది. కానీ.. కరీంనగర్ పరిధిలో మాత్రం కార్యకర్తల్లో, నాయకుల్లో ఆ స్థాయిలో జోష్ కనిపించడం లేదు. ఎందుకంటే.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గత అసెంబ్లీ ఎన్నికల వేళ చేసిన తప్పిదాన్నే పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థి ఎంపిక విషయంలోనూ చేసింది. దాంతో గత ఫలితాలే రిపీట్ అయ్యే అవకాశాలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పెద్దగా ఎవరికీ తెలియదు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తీసుకెళ్లి ప్రచారంలో పాల్గొని.. ఆయనను పరిచయం చేయాల్సిన పరిస్థితే ఉంది. ఎప్పుడో ప్రజారాజ్యం పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసినప్పటికీ.. ఇప్పటికి అయితే ఆయన ఎవరికీ పెద్దగా గుర్తులేరు. ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీలో చేరినా ఆ పార్టీలో పెద్దగా కీ రోల్ ఏం దక్కలేదు. అధిష్టానం పెద్దగా ప్రాధాన్యత కూడా ఇవ్వలేదు. ఇక దశాబ్ద కాలంపాటు ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. దశాబ్ద కాలం తరువాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎంపీ టికెట్ కోసం ఆ పార్టీలో చేరారు. టికెట్ కోసం అందరిని మచ్చిక చేసుకొని చివరకు బరిలో నిలిచారు. అయితే.. పార్టీ టికెట్ ప్రకటించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం ఆయన ప్రభావం పెద్దగా కనిపించలేదనే చెప్పాలి. ఎందుకంటే గుర్తు పట్టలేని అభ్యర్థి కావడం.. ఏనాడూ నియోజకవర్గాల్లో తిరిగిన అనుభవం లేకపోవడం పెద్ద మైనస్ అయింది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ కూడా కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి పెద్దగా పోటీ ఇవ్వలేకపోయారు. ఇప్పుడు రాజేందర్ రావు పరిస్థితి కూడా అంతే అన్న రూమర్స్ వినిపిస్తున్నాయి. దాంతో వచ్చే రెండు రోజులనే ఆయన నమ్ముకున్నట్లుగా పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

చివరి రెండు రోజులే కీలకం

రేపటి సాయంత్రంతో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. మైకులు మూగబోనున్నాయి. దాంతో పంపకాలు.. మచ్చిక చేసుకోవడాన్నే అభ్యర్థులు నమ్ముకొని ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే.. చివరి రెండు రోజులను కీలకంగా తీసుకొని ప్రలోభాలకు తెరదీసేందుకు రెడీ అవుతున్నట్లుగా సమాచారం. ఇప్పటికే పోటీలో పెద్దగా లేని కాంగ్రెస్ ఆ వైపుగా దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ తీవ్రంగా కనిపిస్తుండడంతో కనీసం సెకండ్ ప్లేసును దక్కించుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా సమాచారం. ఇప్పటికే పోలీసుల తనిఖీల్లో భారీ ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అటు మహిళలకు పంచేందుకు తరలిస్తున్న చీరలు సైతం పట్టుబడ్డాయి. ఇక ఈ రెండు రోజుల్లో ఇంకా ఎన్ని పట్టుబడుతాయో అని ఆసక్తి నెలకొంది.

నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే..

నియోజకవర్గాల వారీగా ఒకసారి పార్టీల పరిస్థితి చూస్తే రెండు మూడు నియోజకవర్గాల్లోనే త్రిముఖ పోటీ కనిపిస్తోంది. మిగితా అన్ని చోట్ల బీజేపీ లేదా బీఆర్ఎస్ పార్టీలు లీడ్‌లో ఉన్నాయి. కరీంనగర్ అసెంబ్లీలో చూస్తే.. బీజేపీ లీడ్‌లో కనిపిస్తోంది. అలాగే చొప్పదండిలోనూ బీజేపీ ముందంజలో ఉంది. సిరిసిల్లలో బీఆర్ఎస్ లీడ్‌లో కనిపిస్తుండగా.. వేములవాడలో మాత్రం త్రిముఖ పోటీ కనిపిస్తోంది. ఇక మానకొండూర్ పరిధిలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోరు నడుస్తోంది. అటు హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో త్రిముఖ పోరు కనిపిస్తోంది. మొత్తం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 17,97,150 మంది ఓటర్లు ఉండగా.. అందులో ఐదు లక్షలకు పైగా ఓట్లు బీజేపీకే మెజార్టీ ఓట్లు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ 4 లక్షలకు పైగా ఓట్లు సాధించి రెండో ప్లేసులో నిలిచే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితం అవ్వకతప్పదని సమాచారం.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్, గాలిపల్లి గ్రామాల్లో బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడపగడకూ వెళ్లి ప్రచారం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతిరెడ్డి కిషన్ రెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బట్టు విజయ్, ఎద్దు కుమార్, బొప్ప శ్రీనివాస్, పసుల బాబు, రేగుల బిక్షపతి, ఎలవేని రమేశ్, ల్యాగల బాగయ్య, పసుల బాల్ రాజ్, కొడుముంజ సురేందర్, జక్కుల శ్రీనివాస్, పసుల రాజ్, రాజ్ మహమ్మద్, పసుల రాజు, పసుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల బైక్ ర్యాలీ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:

వల్లంపట్ల, ఓగులాపూర్, గూడెపుపల్లె, వెల్జీపూర్, రహీమ్ ఖాన్‌పేట్ గ్రామాల మీదుగా కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజల స్థితిగతులు మారతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణా రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మానకొండుర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్, శ్రీను సెల్ పాయింట్, దమ్మని బాబు, బడుగు లింగం, దాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగిద్దాం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:

కరీంనగర్‌లోని గీత భవన్ చౌరస్తాలో ఉదయం జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో 'భారతదేశంలో ఓటు వేయడం మన అందరి బాధ్యత' అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ మే 13వ తేదీన ఓటును వినియోగించుకోవాలని కోరుతూ స్లోగన్స్‌తో ర్యాలీ నిర్వహించారు. అలాగే కరాటే విన్యాసాలతోపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షిహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ బుల్లెట్ కంటే బలమైనది మన ఓటు అని, ఓటు ఖరీదు నోటు కాదని అన్నారు. ఐదు సంవత్సరాల భవిష్యత్ అని తెలిపారు.

ఉచిత సమ్మర్ క్యాంప్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చందుర్తి:

చందుర్తి మండలం జిల్లా పరిషత్ ఎనగల్ పాఠశాల విద్యార్థులకు ఈ వేసవి సెలవులలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతారాణి చొరవతో ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్‌లో కన్నం రమేష్, కాలిగ్రఫీలో వొడ్నాల సూర్యనారాయణ, బేసిక్ మ్యాథ్స్‌లో ఎడ్ల కృష్ణ చైతన్య, కంప్యూటర్ బేసిక్స్‌లో గడ్డం శివసాయి, శాస్త్రీయ, జానపద నృత్యాలలో నునగొండ శ్రీనివాస్, శ్రీరామోజు నరేందర్, ఆటలలో లక్ష్మినారాయణ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10:30 గం.వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సుమారు 40 మంది విద్యార్థులు ఈ శిక్షణను వినియోగించుకుంటున్నారు. జిల్లాలో మొదటిసారిగా సమ్మర్ క్యాంప్ నిర్వహించడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా...

వినోద్ ఓడిపోతే బీఆర్ఎస్‌ను మూసేస్తావా..?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బండి సవాల్

నన్ను ఓడించేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలా..?

కేసీఆర్...హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా?

20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను కించపరుస్తావా?

హిందువులారా... మీ సత్తా ఏందో కేసీఆర్‌కు మళ్లీ రుచి చూపించండి

కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా?

కేసీఆర్‌తో కాంగ్రెస్ నేతల కుమ్మక్కు

ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నం

మరోసారి హాట్ కామెంట్స్ చేసిన సంజయ్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:

'నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా. కరీంనగర్‌లో వినోద్ కుమార్ ఓడిపోతే బీఆర్ఎస్‌ను మూసేసి రాజకీయాల నుండి తప్పుకునేందుకు నువ్వు సిద్ధమా?' అంటూ కేసీఆర్‌కు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్‌ను ఓడించాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. 20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను అవమానిస్తున్న కేసీఆర్‌ను ఓడించి హిందువుల సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.

సిరిసిల్లలోని లహరి ఫంక్షన్ హాలులో నియోజకవర్గ పోలింగ్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండి సంజయ్‌తోపాటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతాప రామక్రిష్ణ, రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడున్న మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌తోపాటు కాంగ్రెస్ నేతలపైనా నిప్పులు చెరిగారు. తెలంగాణకు కేంద్రం పైసా ఇవ్వలేదంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 'తెలంగాణకు రూ.10 లక్షల కోట్లదాకా నిధులిచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిది. ఈ అంశంపై చర్చకొస్తే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని వివరాలు వెల్లడించేందుకు సిద్ధం"అని పేర్కొన్నారు. కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే మరొకరు లేరని చెప్పిన సంజయ్... ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో తెలంగాణ ఉద్యమంలో 1400 మంది బలి తీసుకున్న రాక్షసుడు కేసీఆర్ అంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్ అరాచకాలతోపాటు 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తుంటే.. ఆ రెండు పార్టీలు కలిసి తనను ఓడించేందుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుకు రూ.5 వేల చొప్పున, రూ.2 వేల చొప్పున మరొకరు ఓటర్లకు పంచుతున్నారని ఆరోపించారు. హిందువులారా.. కేసీఆర్ వ్యాఖ్యలపై మీ సత్తా ఏందో చూపాలంటూ పిలుపునిచ్చారు. రేపటితో ఎన్నికల ప్రచారం ముగియబోతోందని, బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి మోదీ కావాలని ప్రచారం చేశారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పాదయాత్ర చేసి ఎంపీగా తీసుకొచ్చిన నిధులు, అభివృధి గురించి ప్రజలకు తెలియజేశానని, బిఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికర ఒప్పందంతో డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలని పన్నాగం పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పొలిటికల్ డ్రామాతో ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిరిసిల్ల కార్మికుల దీనస్థితికి పదేళ్ల కేసిఆర్ పాలనే కారణమని, చేనేత కార్మికులకు 50 శాతం విద్యుత్ రాయితీ ఇస్తామని మోసం చేసింది నువ్వా కదా కేసిఆర్ అని నిలదీశారు. యాస, భాషతో మోసం చేసింది నువ్వా కాదా కేసిఆర్. చేనేత కార్మికులకు 270 కోట్ల బకాయిలు పడింది మీ ప్రభుత్వం కాదా కేసిఆర్ అని విమర్శించారు. 'పుల్వామ సర్జికల్ స్ట్రైక్‌పై దమ్ముంటే మోగోడివి అయితే దేశ సరిహద్దులోకి వెళ్లి కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలు చేయ్. వీర జవాన్ల త్యాగాలను కూడా విస్మరిస్తున్నావ్ అంటే కేసిఆర్ నువ్వు ఏ దేశమో చెప్పు. సిరిసిల్ల కలెక్టర్ చిన్న వాన తుంపర్లకే మునిగిపోతోంది. అవినీతికి అధిపతి కేసిఆర్. కాళేశ్వరం డిపిఆర్ గురించి విజ్ఞప్తి చేస్తే ఇవ్వకుండా జాతీయ హెూదా రాకుండా కేంద్రంను బద్నాం చేసిన వ్యక్తి కేసిఆర్. కాళేశ్వరం ప్రాజెక్టు నవ్వుల పాలు అయ్యేలా చేసిన వ్యక్తి కేసిఆర్. ఫోన్ ట్యాపింగ్ పైసలను కాంగ్రెస్ కరీంనగర్ లో పంచుతుంది. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా' అని సవాల్ చేశారు. ప్రసాద్ స్కీమ్ కింద వేములవాడ, కొండగట్టు అభివృద్ధి చేస్తామని కేంద్రం తరఫున లేఖ రాస్తే స్పందించని మూరు?డు కేసిఆర్ అని, కరీంనగర్ స్మార్ట్ సీటు నిధులపై ప్రమాణానికి సిద్ధమా అని నిలదీశారు. ముస్లింలు అంతా ఒక్కటి కావాలని.. బండి సంజయ్‌ను ఓడగొట్టాలని కేసిఆర్ పిలుపునిచ్చాడని, ఒకసారి కేసిఆర్ ఏమన్నాడో మీరు వినండి.. (కేసిఆర్ బైట్ వీడియో క్లిప్ ప్లే చేస్తూ...) కొడుకు ఏమో జై శ్రీరామ్ అనొద్దని అంటారు. తండ్రి ఏమో ముస్లింలు అంతా ఒక్కటి కావాలని అంటుండు. కరీంనగర్ అభివృద్ధిపై నేను మాట్లాడుతుంటే.. కేసిఆర్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు అని అన్నారు. అనంతరం సిరిసిల్లలో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాంధీ చౌక్ నుండి విమల్ టాకీస్ వరకు దుకాణాలు, ఇండ్ల వద్దకు వెళ్లి బండి సంజయ్ ఓట్లు అభ్యర్థించారు.

రామగుండం కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్

తెలంగాణ క్యాపిటల్, రామగుండం:

పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ధర్మపురి, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో మే 11 సాయంత్రం 6 గంటల నుండి మే 13 సాయంత్రం 6 గంటల వరకు, మంథని, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలలో మే 11 సాయంత్రం 4 గంటల నుండి మే 13 సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. .రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, మరియు ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

మార్పు అంటే నమ్మి ఆగమయ్యారు..

ఇప్పుడు మరోసారి మోసపోవద్దు

కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటల కరెంట్

కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కోతలు

హుస్నాబాద్ రోడ్ షోలో హరీష్ రావు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, హుస్నాబాద్:

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఆగమయ్యారని, ఇప్పుడు మోసపోయారని.. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి మోసపోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు తో కలిసి రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ ఉన్నప్పుడు 24గంటల కరెంటు వచ్చేదని, కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలతో మోటార్లు కాలుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పుతో కరెంటు కోతలు వచ్చాయని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కేసీఆర్ కిట్ బంద్ అయిందని, ఊర్లలో సాగునీళ్లు, తాగునీళ్ల కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కళ్యాణలక్ష్మీ ద్వారా లక్ష వచ్చేదని, కాంగ్రెస్ వచ్చాక కళ్యాణలక్ష్మీ బంద్ అయిందని, తులం బంగారం ఎగబెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో సిమెంట్, స్టీల్‌తో పాటు నిత్యావసర ధరలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ వంద రూపాయల బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ దేవుళ్లపై ఒట్లు వేసుడు మొదలుపెట్టాడని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని.. 150 రోజులైనా చేతులెత్తేశారని అన్నారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని.. ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నాడని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని జూటా మాటలు చెపుతున్నాడని అన్నారు. వినోద్ కుమార్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో గళమెత్తే గొంతవుతాడని అన్నారు. గ్రామాల్లో ధాన్యం కొనడం లేదని.. రైతులకు బోనస్ ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. బీడీ కార్మికులకు కాంగ్రెస్, బీజేపీలు ఏం చేయలేదని.. కేసీఆర్ 2వేల పెన్షన్ ఇచ్చి ఆదుకున్నారని అన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. బీడీ కార్మికులకు పీఎఫ్ పెన్షన్ రాకుండా చేశారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని కోరారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. గత 2014 నుంచి 2019 వరకు కరీంనగర్‌కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తెచ్చానని చెప్పారు. రైతుకు పెట్టుబడి ఇచ్చే ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని.. కేసీఆర్ సర్కారు మాత్రమే ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి కలిసి మళ్లీ తెలంగాణను ఆంధ్రలో కలిపే కుట్ర చేస్తారని విమర్శించారు. బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు. యువత ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలకు అభివాదం చేస్తూ వెళ్లిన కేసీఆర్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కొరకు కరీంనగర్‌లో నిర్వహించే రోడ్ షోలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బెజ్జంకి మండలంలోని తోటపల్లి స్టేజి వద్ద కొద్దిసేపు ఆగారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నా రు. తోటపల్లి గ్రామంలోని మహిళలు పలువురు మంగళహారతులతో హాజరు, కాగా బెజ్జంకి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి కాయల తో దీపాలు వెలిగించి ఆయనకు స్వాగతం పలికారు. తోటపల్లి గ్రామం సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్వగ్రామం కావటం విశేషం.

పోలీసులతో ఫ్లాగ్ మార్చ్

తెలంగాణా క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

బెజ్జంకి మండలంలో పోలీసులు కేంద్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ గురువారం సాయంత్రం నిర్వహించినారు. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మీపూర్, వీరాపూర్, తోటపల్లి గ్రామాలలో కేంద్ర పోలీస్ బలగాలతో పోలీస్ కవాతును ఆయా గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎస్సై తో పాటు సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి, బెజ్జంకి పోలీస్ కానిస్టేబుళ్లు జే.శ్రీనివాస్, సంతోష్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ యువ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. బీఆర్ఎస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మేకల నాగరాజు ఆధ్వర్యంలో 50 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి కృష్ణ , ఎర్రల రాజు, రంగోని రాజు, దయ్యాల నరేష్, కంవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో బీజేపీ ప్రచారం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండలంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలని గాలిపల్లి, పొత్తూర్, గొల్లపల్లి, పెద్దలింగాపూర్, దాచారం, వంతడుపుల, రహీంఖాన్ పేట్, కందికట్కూర్ గ్రామాల్లో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని, మోడీ ప్రపంచంలో విశ్వ గురుగా మారారని బీజేపీ ప్రభుత్వంతో నే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా అన్ని రంగాల్లో దూసుకెళ్ళుతుందని పదేళ్లలో శాంతి భద్రతలతో దేశం పరిడ విల్లుతోందని పేర్కొన్నారు. మోడీని మరో సారి గెలిపిస్తే భారత దేశానికి తిరుగు ఉండదని బీజేపీ నాయకులు అన్నారు. అందువల్ల కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రచారంలో మండల శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, శక్తికేంద్రాల ఇన్చార్జిలు గుంటి మహేష్, తిప్పారపు శ్రవణ్, అమ్ముల అశోక్, సుదగోని శ్రీకాంత్. నాయకులు కోమటిరెడ్డి అనిల్, గాండ్ల శ్రీనివాస్, మంత్రి రాములు, పర్శరాంగారి మధు కార్యకర్తలు పాల్గొన్నారు

నేతన్నలకు అండగా..

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:

బతుకమ్మ చీరల బకాయిలు రూ.100 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం టెస్కో ఖాతాలో జమ చేసింది. గత నెల 19న 50 కోట్లు రిలీజ్ చేయగా.. తాజాగా మరో 100 కోట్లు విడుదల చేయడంతో నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.250 కోట్ల బతుకమ్మ చీరల బకాయిలను పెండిం గ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. బకాయిలు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఎన్నోసార్లు అవమానించింది

నాగపూర్, ముంబై ఎన్నికల్లో అంబేద్కర్‌ను ఓడించింది..

ఎస్సీ, బీసీ రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టింది

వారసత్వ రాజకీయాలతో దేశ సమగ్రతకు ప్రమాదం

కాంగ్రెస్ విషప్రచారంపై దుగ్యాల ప్రదీప్ మండిపాటు

పెద్దపల్లిలో గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని పిలుపు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:

సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమీషన్ సిఫార్సులను అమలు చేసి ముస్లింలకు గంపగుత్తగా రిజర్వేషన్లు ఆపాదించి దళిత, బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ధ్వజమెత్తారు. పెద్దపల్లిలోని నందన గార్డెనులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తామని అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్ళ మోదీ ప్రభుత్వంలో అవినీతి మరకలేదని, విమర్శించడానికి ఒక్క అంశం లేకపోవడంతో రిజర్వేషన్ల తొలగింపును తెరమీదకు తీసుకువచ్చి విషప్రచారం చేయడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్వయంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు అవమానించిందని, అలాంటి పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. నాగపూర్, ముంబై ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి దారుణంగా కించపరిచిందని దుయ్యబట్టారు. ఎస్సి, ఎస్టీ, ఓబిసి విషయంలో అంబేద్కరును అప్పటి ప్రధాని నెహ్రూ తీవ్రంగా విభేదించారని తెలిపారు. 2005లో ముస్లింలకు బిసి ఈ కేటగిరి కింద 4శాతం మతపరమైన రిజర్వేషన్లు తీసుకువచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు. మతపరమైన రిజర్వేషన్లతో ఎస్సి, బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్న ప్రదీప్ కుమార్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో 50 సీట్లకు గానూ 31మంది ముస్లింలు కార్పోరేటర్లుగా పదవులు అనుభవిస్తున్నారని ఆక్షేపించారు. దీనికి కారణం కాంగ్రెస్ కాదా అని ప్రశ్నిచారు. ఎస్సి, ఎస్టి, ముస్లిం సామాజికవర్గాలకు చెందిన వారిని బిజెపి ఉన్నత పదవుల్లో నియమిస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతొందని విమర్శించారు. ఇందిరాగాంది హయాంలో ఎమర్జెన్సీ విధించి దేశప్రజలను జైళ్ళలో వేసి రాజ్యాంగానికి తీరని అపకీర్తిని మూటగట్టిందని తెలిపారు. వారసత్వ రాజకీయాలతో దేశ సమగ్రతకు ప్రమాదమని పేర్కొన్న ప్రదీప్ కుమార్ పెద్దపల్లిలో సైతం వివేక్ వెంకటస్వామి కుటుంబానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణాలో ప్రస్తుతం బిజెపి హవా కొనసాగుతోం దని పెద్దపల్లిలో గోమాసె శ్రీనివాసును గెలిపించి మోదీ ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు శిలారపు పర్వతాలు, గంగిపల్లి స్వామి, దాడి సంతోష్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఈదునూరి శంకర్, కుక్క వంశీ, బొడ్డుపల్లి సంపత్, సతీష్, నక్క శ్రీనివాస్, పోల్సాని సంపత్ రావు, రాజేందర్, సోడాబాబు, ఒల్లె తిరుపతి, పిట్ట వినయ్ పాల్గొన్నారు.

రోజువారి కూలీ 400లకు పెంచుతాం

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:

వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తామని, రోజువారి కూలీ 400కు పెంచుతామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో, జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో కూరగాయల మార్కెట్ ఐకేపీ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం వెంకట్రావుపల్లి, కుమ్మరికుంట, కచాపూర్ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల్లో అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని రానున్న రోజుల్లో పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతీ పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ అందజేస్తామని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించారని, కనీసం పని దినాలు కూడా పెంచలేదని అన్నారు. వర్షకాలం పంట నుండి రైతులకు 500 బోనస్ చెల్లిస్తామన్నారు.

సంజయ్‌కి మున్నూరుకాపు సంఘం మద్దతు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:

మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అన్నారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ చింత పండు మహేందర్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న బీసీ బిడ్డ, మున్నూరుకాపు ముద్దు బిడ్డ బండి సంజయ్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాం అన్నారు. బీసీ బిడ్డ మున్నూరుకాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ ను కరీంనగర్ పార్లమెంట్ నుంచి రెండోసారి 2 లక్షల మెజారిటీతో ఢిల్లీకి పంపించి కేంద్రమంత్రి పదవి వరించేలా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరురిగింది.మున్నూరుకాపు బిడ్డకి కేంద్రం మంత్రి కావాలన్నా బీసీ రాజ్యాధికారం రావాలన్నా అది బండి సంజయ్ గెలుపుతోనే సాధ్యమని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మున్నురుకాపులు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయంగా మనం వెడకబడుతుండటమే దీనికి ప్రధాన కారణం కాబట్టి మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అది కరీంనగర్ పార్లమెంట్ లో ఉన్న మున్నూరుకాపు కుల బాంధవులతోనే సాధ్యమని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగురాల రాజేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్, రాష్ట్ర నాయకులు చీరంజి తిరుపతి, యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, కుల బాంధవులు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:

అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నిర్వహించవలసిన విధివిధానాలు శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై జిల్లా పరిధిలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీస్ అధికారులతో సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రానున్న రెండు రోజులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లకు రక్షణ కల్పించాలని, ప్రతి రూట్ మొబైల్ అధికారి వద్ద ఏదైనా సంఘటనలు జరిగితే స్పందించే అధికారుల మొబైల్ నెంబర్ లిస్ట్ దగ్గర ఉంచుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల వరకు పోలింగ్ ముగిసిన తరువాత కౌంటింగ్ సెంటర్ వరకు ఈవీఎంలు తరలించే వరకు రూట్ మొబైల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఆయా రూట్ లలో ఉన్న మొబైల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండ చూసుకోవాలని సూచించారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ నియోజకవర్గం లో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు.డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి మురళీకృష్ణ, సర్వర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:

సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా పదవ డివిజన్ కట్ట రాంపూర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షుడు బత్తిని చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పెట్రేగిపోయాయని, దళితులపైన, ఆదివాసీల పైన, మహిళల పైన, మైనారిటీలపైన దాడులు, హింస పెరిగిపోయాయని, ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక,ప్రజాస్వామిక విధానాలకు తూట్లు పొడుస్తు80 శాతం హిందువుల సంపదను, కార్పొరేట్లకు దోచిపెడుతూ హిందువుల్ని బిజెపి మభ్య పెడుతుందని దేశంలోని మణిపూర్లో మైనారిటీలపై తెగలపై ఎడతెగని హత్యాకాండ కొనసాగిస్తున్నారని, రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు తదితర చట్టాలతో మైనారిటీలను కేంద్రంగా చేసుకొని దాడులు చేస్తూ, వారిని అభద్రతా భావానికి గురిచేస్తున్నారని అన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని బీజేపీ అమలు చేస్తున్నారని,రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదని,ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేస్తున్నదని, ఒక్క మాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ఫాసిజాన్ని దేశం లో అమలు చేస్తున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చ చూసే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలన్నారు. సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకటిమమత, మంజుల, పోచయ్య,ప్రశాంత్, పద్మ, హరి, శ్రీనివాసరెడ్డి, కవిత, సంధ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:

కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఎంపీటీసీ కొమిరే మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గడపగడప కు ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాగిల్లపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మరవేణి వెంకటేష్ , భావండ్ల లక్ష్మణ్, ఎండి బాసూమియా తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయినపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 46 వ డివిజన్ బిజెపి నాయకులు అక్కెనపల్లి రాజు అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, మేయర్ సునీల్ రావు, బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, నాయకులు మైకేల్ శ్రీనివాస్, మిడిదొడ్డి నవీన్, నేతి రవివర్మ, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బైక్ షో రూం ప్రారంభం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శుక్రవారం ఏడీఎం ఈ బైక్ షో రూమ్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్తీసా రత్నాకర్ రెడ్డి, గుడిసె ఐలయ్య, పోతిరెడ్డి వెంకటరెడ్డి, పులి కృష్ణ, అక్కరలేని పోచయ్య, పర్ష సంతోష్, లింగాల శ్రీనివాస్, లక్ష్మణ్, మహంకాళి ప్రవీణ్, శ్రావణ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రోడ్డ మల్లేశం, కుంట హరికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల భారీ ర్యాలీ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:

బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బెజ్జంకి, చీలాపూర్, రేగులపల్లె, నర్సింహులపల్లె, ముతన్న పేట, దాచారం, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట్, వడ్లూర్, గూడెం గ్రామాలలో పురవీధుల గుండా తిరిగారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పోతిరెడ్డి వెంకటరెడ్డి, పులి కృష్ణ, రావుల నర్సయ్య, అక్కరవేని పోచయ్య, చెప్యాల శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్, లక్ష్మణ్, ఇలేని శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, పర్ష సంతోష్, మహంకాళి ప్రవీణ్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రోడ్డ మల్లేశం, కుంట హరికృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.